GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 242 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 28-02-2025 | పేజీలు : 3

## తాగునీటికి మొదటి ప్రాధాన్యం: కేఆర్ఎంబీ

**టీ మీడియా, ఫిబ్రవరి27,హైదరాబాద్:**



తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ, ఏపీలో ఉన్న పంటలను దృష్టిలో ఉంచుకొని శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ఉన్న నీటిని వాడుకోవాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయించారు. ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో బోర్డు ప్రత్యేక సమావేశం హైదరాబాద్ జలసౌధలో జరిగింది. తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఏపీ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇంజనీర్లు సమావేశానికి హాజరయ్యారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకునే విషయమై సమావేశంలో చర్చించారు. మే నెలాఖరు వరకు తమకు 63 టీఎంసీలు కావాలని తెలంగాణ, 55 టీఎంసీలు కావాలని ఏపీ నిన్నటి సీఈల సమావేశం అనంతరం వివరాలు సమర్పించాయి. ప్రస్తుతం రెండు జలాశయాల్లో కనీస వినియోగ మట్టానికి ఎగువన 60 టీఎంసీలకు పైగా నీరు ఉంది. ఉన్న కొద్ది పాటి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని బోర్డు రెండు రాష్ట్రాలకు సూచించింది. తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ఉన్న పంటలను దృష్టిలో పెట్టుకొని మిగిలిన నీటిని ప్రణాళికతో వాడుకోవాలని తెలిపింది.

### తెలంగాణ, హైదరాబాద్

# రైజింగ్ ఆగదు

- వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం
- బహుళజాతి కంపెనీలతో ప్రతి రోజూ ఒప్పందాలు
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 27,హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర తెలంగాణ రైజింగ్.. హైదరాబాద్ రైజింగ్.. తెలంగాణ రైజింగ్.. హైదరాబాద్ రైజింగ్.. అన్నప్పుడు మొదట్లో కొందరు సందేహాలు వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలతో ఇప్పుడు అందరూ అంగీకరిస్తున్నారు. ప్రపంచమంతా ఒప్పుకుంటోంది. తెలంగాణ రైజింగ్.. హైదరాబాద్ రైజింగ్.. ఇక ఆగదు" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

మిగతా 3లో..




## తెలంగాణ నెల ఆదాయం 18, 500కోట్లు



- ఉద్యోగుల జీతాలకే 13వేల కోట్లు
- ఐదు వేల కోట్లతో సంక్షేమం
- హామీల అమలుకు మరో 4వేల కోట్లు అవసరం

**టీ మీడియా, ఫిబ్రవరి 7,హైదరాబాద్ బ్యూరో :**తెలంగాణ ఆర్థిక కష్టాలను క్లియర్ కట్‌గా బయటపెట్టారు సీఎం రేవంత్. నెలవారీ రాష్ట్రంలో వస్తున్న ఆదాయం ఎంత, దేనికి ఎంత ఖర్చవుతుంది?.. అభివృద్ధి, సంక్షేమానికి నిధులపై మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకు 18వేల 500కోట్ల ఆదాయం వస్తుందన్నారు. అయితే.. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టడం, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకే ప్రతి నెలా 13వేల కోట్లు ఖర్చవుతుందన్నారు సీఎం. మిగతా ఐదు వేల కోట్లతోనే సంక్షేమం, అభివృద్ధి చేయాలని చెప్పారు. రోజు రోజుకు పెరుగుతున్న ఖర్చులు.. హామీల అమలుకు మరో 4వేల కోట్లు ఉంటే బిందాస్‌గా పనిచేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్.తెలంగాణలో మరో 4వేల కోట్ల ఆదాయం పెంచేందుకే తాము కసరత్తు చేస్తున్నామంటున్నారు సీఎం రేవంత్. జీఎస్టీ వసూళ్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ వసూళ్లు మొన్నటి వరకు కాస్త నెమ్మదించినా.. ఈ ఏడాది నుంచి వాటిపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టడంతో వసూళ్లు పెరిగాయి. అలాగే ప్రాపర్టీ ట్యాక్స్‌లు, ఇసుక అక్రమ రవాణా కట్టడి, ఎల్ఆర్ఎస్‌ల లాంటి వాటిపైనా దృష్టి పెట్టడంతో ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఇటీవల బీర్లపై ధరలు పెంచడంతో.. ఎక్సైజ్‌శాఖ నుంచి ఆదాయం పెరుగుతోంది. వీటికి తోడు కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు, ఆర్థిక సాయం, అభివృద్ధి పనులకు నిధులను సాధించడంపై కూడా సీఎం పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ప్రధాని మోదీని మరోసారి కలిశారు సీఎం రేవంత్. రాష్ట్రంలో సమస్యలు వివరించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు.కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరుగ్యారంటీలు అమలుతో పాటు.. అభివృద్ధి, సంక్షేమానికి ఎటువంటి లోటు రాకుండా ఉండాలంటే.. నెలకు దాదాపు 10వేల కోట్లు అవసరమని సీఎం భావిస్తున్నారు. ఇందుకు.. వివిధ రూపాల్లో ఆదాయం పెంచుకోవడం తప్ప.. ప్రభుత్వానికి మరో ఆప్షన్ లేదు. అందుకే ఖజానాపై ఫోకస్ పెట్టి.. నిధుల వేటలో ఉంది తెలంగాణ సర్కార్.

## బీజేపీ నాయకుల భద్రత తొలగించిన కేంద్ర హెూం శాఖ..!



**టీ మీడియా, ఫిబ్రవరి 7,ఢిల్లీ:**పశ్చిమ బెంగాల్‌లోని 32 మంది భారతీయ జనతా పార్టీనాయకుల భద్రతను కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ బుధవారం (ఫిబ్రవరి 26) ఉపసంహరించుకుంది. ఈ మేరకు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సమీక్ష కమిటీ ఒక జాబితాను విడుదల చేసింది. ఇందులో గత సంవత్సరం లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయిన కొంతమంది బీజేపీ నాయకుల పేర్లు ఉన్నాయి. భద్రత ఉపసంహరించిన 32 మందిలో మాజీ కేంద్ర మంత్రి జాన్ బార్లా, మాజీ ఎంపీ దశరథ్ తిర్కీ, బీజేపీ నాయకుడు శంకుదేవ్ పాండా, మాజీ ఐపీఎస్ అధికారి దేబాసిష్ ధార్ ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ చేతిలో ఓడిపోయిన డైమండ్ హార్బర్ లోక్‌సభ అభ్యర్థి అభిజిత్ దాస్, డైమండ్ హార్బర్ మాజీ ఎమ్మెల్యే దీపక్ హల్దార్, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ బోల్పూర్ అభ్యర్థి పియా సాహా, జంగిపూర్ లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ధనంజయ్ ఘోష్ వంటి పేర్లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి.ప్రస్తుతం హరిద్వార్‌లో ఉన్నాను, దీని గురించి ఏమీ తెలియదు. ఇప్పటివరకు నాకు ఎటువంటి సందేశం రాలేదు. ఇది నిత్యకృత్యం. ప్రతి మూడు నెలలకు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఈ విషయంలో జాబితాను విడుదల చేస్తుంది. వారికి ఒక ప్రోటోకాల్ ఉంటుంది. మళ్ళీ వారు భద్రత కల్పిస్తారు. గత ఆరున్నర సంవత్సరాలలో ఇలాంటివి చాలాసార్లు చూశాను. కొన్ని రోజుల క్రితం 20 మంది పేర్లతో కూడిన జాబితా వచ్చింది. మళ్ళీ చాలా మందికి భద్రత కల్పించారు" అని అభిజిత్ దాస్ అన్నారు.ఈ పరిణామంపై స్పందిస్తూ, బీజేపీ ఎంపీ, బెంగాల్ రాష్ట్ర ప్రతినిధి సమిక్ భట్టాచార్య "ఇది నిత్యకృత్యం. ఎవరికి భద్రత అవసరమో, ఎప్పుడు అవసరమో కేంద్రం నిర్ణయిస్తుంది. దానికి అనుగుణంగా భద్రత కల్పిస్తారు. ఆ సమయంలో, నాయకులకు భద్రత అవసరమని హెూం మంత్రిత్వ శాఖ భావించి ఉండాలి. ఈ విషయంలో రాజకీయం చేయడానికి ఏమీ లేదు" అని సమిక్ భట్టాచార్య కొట్టిపారేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు..

### మార్చి 3న తేలనున్న భవితవ్యం

**టి మీడియా, ఫిబ్రవరి 27, ప్రత్యేకప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో హీట్ పుట్టించిన ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో గ్రాడ్యుయేట్ ఒక స్థానానికి.. కృష్ణా-గుంటూరు జిల్లాల్లో ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి, శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం లో టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ నిర్వహించారు అధికారులు.కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో హెూరాహెూరీ ఫైట్ నడిచింది. ఇక్కడ టీడీపీ, పీడీఎఫ్ మధ్యే ప్రధాన పోటీ ఉంది. తెలుగుదేశం నుంచి ఆలపాటి రాజా బరిలో నిలవగా.. పీడీఎఫ్ నుంచి కేఎస్ లక్ష్మణరావు పోటీ చేశారు. ఇక.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.



ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 10మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. అయితే.. ఇక్కడ కేవలం టీచర్స్ యూనియన్స్ మధ్యే ప్రధానంగా పోటీ ఉంది. ప్రస్తుతం పోలింగ్ ముగియడంతో కాసేపట్లో బ్యాలెట్ బాక్స్‌లను విశాఖకు తరలించనున్నారు ఎన్నికల అధికారులు. ఇదిలావుంటే.. ఉభయ గోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ కేంద్రాల దగ్గర డబ్బుల పంపిణీ వివాదాస్పదంగా మారింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గమైన పిఠాపురంలో ఓటుకి నోటు అంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ వీడియో రిలీజ్ చేయడం చర్చనీయాంశమైంది.అటు తెలంగాణలోనూ మూడు ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ముగిసింది. అయితే.. ఎమ్మెల్సీ ఎన్నికలు తెలంగాణలో జనరల్ ఎలక్షన్స్‌ను తలపించాయి. ఇక్కడ మూడు ఎమ్మెల్సీల్లో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి ఎన్నికలు జరిగాయి. మొత్తం 90 మంది అభ్యర్థులు పోటీచేశారు. మూడు ఎమ్మెల్సీ స్థానాలో ్లపట్టభద్రులు, టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్‌లో ఒక టీచర్స్ స్థానానికి, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. గ్రాడ్యుయేట్ స్థానంలో బీజేపీ, కాంగ్రెస్ హెూరాహెూరీగా పోరాడాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంది. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్‌లో ఒక టీచర్స్ స్థానానికి.. వరంగల్, ఖమ్మం, నల్గొండలో మరో టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ పూర్తయింది. అయితే.. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల్లో మాత్రం ఉపాధ్యాయ సంఘాల మధ్యే ఫైట్ నడిచింది. అటు.. పోలింగ్ కేంద్రాల దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా.. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్‌లోని పలు చోట్ల ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.ఇక.. ఏపీ, తెలంగాణలో మొత్తంగా ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు పూర్తవగా.. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. వచ్చే సోమవారం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- రూ.721 కోట్ల పనులకు సీఎం శంకుస్థాపనలు

**టీ మీడియా, ఫిబ్రవరి 7,వనపర్తి బ్యూరో :**గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచెత్తడంతో, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు అన్ని పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర అబ్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుఅన్నారు.గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి. జూపల్లి మాట్లాడుతూ మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారని అన్నారు.వైఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో శ్రీశైలం ఎస్ఎల్బీసీ టన్నెల్ సొరంగ%శీ% పనులు 2006లో ప్రారంభించడం జరిగిందని,దాదాపు 44కి. మీ సొరంగం పనులకు గాను..25కి.మీ పనులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తి కావడం జరిగిందన్నారు. 10ఏండ్ల కేసీఆర్ పాలనలో 11కి. మీ మాత్రమే సొరంగం పనులు పూర్తి చేశారని..రూ. 8లక్షల కోట్లు అప్పులు చేసి కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల్లో సొరంగం పనులు పూర్తి చేసిన కేసీఆర్.. ఈ పనులు ఎందుకు చేయలేదని జూపల్లి ప్రశ్నించారు.ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 3లక్షలకు ఎకరాలకు సాగునీరు అందుతుందని, కాంగ్రెస్ కు పేరు వస్తుందనే ఈ పనులు కేసీఆర్ చేపట్టలేదని విమర్శించారు.తక్కువ ఖర్చుతో ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా సాగునీరు అందించే అవకాశం ఉంటుందని, సమస్యను పరిష్కరించే దిశగా సీఎం. రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మాజి మంత్రి. హరీష్ రావు శ్రీశైలం సొరంగం సందర్శించి ,ప్రమాదంలో చనిపోయిన సీఎం. రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని అనడం సిగ్గు చేటన్నారు. గత ప్రభుత్వ హయంలో కాళేశ్వరం, పాలమూరు -రంగారెడ్డి,




శ్రీశైలం పవర్ హౌస్ లో చనిపోతే కేసీఆర్ ఏనాడైన సందర్శించారా అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు గురించి ప్రశ్నించే అర్హత కేసీఆర్, హరీష్ రావు , ఇతర బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు.ప్రమాద ఘటనకు సంబంధించి బాధితులను కాపాడడం కోసం నేవీ, ఎన్డీఆర్ఎఫ్ సహా 11 సంస్థలను రప్పించి బాధితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందన్నారు.టన్నెల్ లో 11.8 కిలోమీటర్ల లోనికి తాను కూడా వెళ్లానని, అక్కడ భయానక పరిస్థితి నెలకొందన్నారు. దేశంలోని వివిధ సంస్థల ద్వారా నిష్ణాతులను పిలిపించి సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం ఘటన స్థలికి రాకపోయినప్పటికీ ప్రతి రోజూ సహాయ కార్యక్రమాలపై సమీక్షిస్తున్నారన్నారు.గత పదేళ్ల కాలంలో కేసీఆర్ ఏనాడైన అంబేద్కర్ కు పూల మాల వేశాడా అని ప్రశ్నించారు.వనపర్తిలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు.మొదటిసారి సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రాబోతున్నారని, తాను చదివిన పాఠశాల అభివృద్ధి సహా రూ.721 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి 14 నెలల్లో విద్యా, వైద్య, క్రీడల పరంగా సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను వనపర్తికి తెప్పించగలిగారన్నారు. జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేస్తున్నారని, సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నారన్నారు. మొదటి సారి శాసనసభ్యులు అయినప్పటికీ నిత్యం ప్రజలతో ఉంటూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారన్నారని మంత్రి. జూపల్లి కొనియాడారు.

### వెయ్యి మంది కు ఉద్యోగాలు :ఎంపీ. మల్లు రవి

ప్రభుత్వం అమలు చేసిన 6గ్యారంటీలో 5గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని.. వనపర్తిలో జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలతో సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నామని ఎంపీ మల్లు రవి అన్నారు.సీఎం వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో, ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ అభివృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు చేయబోతున్నారన్నారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఆయన ఇక్కడి ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదవుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారని మల్లు రవి అన్నారు.

### చదువుకున్న ఊరికి తొలిసారి సీఎం.

ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎం గా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు.14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు.మార్చి 2 తేదీన రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలుచేయబోతున్నారని చెప్పారు. వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివ్రుద్ధికి రూ.1 కోటితో శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి,రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్,జూనియర్ కళశాల అభివృద్ధి కి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిసిసి రాజేంద్రప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పడిపోయిన భూగర్భ జలాలు

- వేసవికి ముందే తాగునీటి కష్టాలు
- కరవు ప్రాంతాల్లో సమస్య తీవ్రం



**టి మీడియా, ఫిబ్రవరి 27, అమరావతి:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వేసవి ప్రారంభం అవ్వకముందే భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయి. ఉపరితల జలవనరులూ ఎండిపోతున్నాయి. రానున్న నాలుగైదు నెలల అవసరాలను అంచనావేసి ప్రభుత్వం తగిన కార్యాచరణ రూపొందించి అమలు చేయాల్సిన అవసరముంది. వేసవిలో 12 జిల్లాల్లో సమస్య తీవ్రంగా ఉంటుందని వెల్లడైంది. 5 రోజులపాటు వివిధ జిల్లాల్లో తాగునీటి సరఫరా తీరు, వేసవి అవసరాలు, నీటి వనరుల లభ్యత తదితర అంశాలను బేరీజు వేసుకొని ఈ అంచనాకు వచ్చింది. ప్రత్యేకించి కరవు జిల్లాల్లో సమస్య తీవ్రమయ్యేలా కనిపిస్తోంది. ఏలూరు, కృష్ణా, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్, శ్రీసత్యసాయి, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తవచ్చు.

**జల వనరుల చెంత తాగునీటి చింత**

ప్రకాశం జిల్లా దొనకొండ, మార్కాపురం, ర్రగొండపాలెం, పెద్దారవీడు మండలాల్లోని 19 గ్రామాల్లో తాగునీటి వెతలు మొదలయ్యాయి. రోజూ ట్యాంకర్ల ద్వారా 139 ట్రిప్పుల్లో నీటి సరఫరా చేస్తున్నారు. దర్శి, గిద్దలూరు ప్రాంతాల్లోనూ ఈ ఏడాది తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. నెలాఖరుకల్లా జిల్లావ్యాప్తంగా సమస్య తీవ్రమయ్యే సంకేతాలున్నాయి.

ప్రకాశం జిల్లాలోని 729 గ్రామ పంచాయతీల్లో మొత్తం 17,692 తాగునీటి బోర్లు ఉన్నాయి. వీటిలో 2వేలకుపైగా అప్పుడే ఎండిపోయాయి. 2,858 రక్షిత, మినీ రక్షిత మంచినీటి పథకాలు, డైరెక్ట్ పంపింగ్ పథకాల్లో 293 వరకు నిరుపయోగంగా మారాయి. పశ్చిమ ప్రాంతంలోని చేతి పంపుల్లో పూడికతీసినా, నీళ్లు రావడం లేదు. మార్కాపురం, దర్శి, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని 230 గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీరందించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ప్రణాళిక సిద్ధం చేసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి, మలికిపురం, మామిడికుదురు, అల్లవరం, కాట్రేనికోన, ఉప్పలగుప్తం, ఐ.పోలవరం మండలాల్లోని తీర గ్రామాల్లో 20 ఏళ్ల నాటి పథకాలే నేటికీ, దిక్కయ్యాయి. వీటిని నవీకరించకపోవడం వల్ల అరకొరగా నీరు అందుతోంది. అంతర్వేది, పల్లెపాలెం, కేశవదాసుపాలెం ప్రాంతాల్లో పథకాలేవీ పని చేయడం లేదు. పి.గన్నవరంలో రోజువిడిచి రోజు నీటి సరఫరా చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా హిరమండలం, ఇచ్ఛాపురం ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఇటీవల హిరమండల ప్రజలు ఖాళీ బిందెలతో ఆందోళనకు దిగారు. పక్కనే వంశధార నది పారుతున్నప్పటికీ, 18 వేల జనాభాకు మంచినీళ్లు అందడం లేదు. గొట్టా బ్యారేజీ దిగువన రక్షిత నీటి పథకాలు, బోరుబావుల్లో జలమట్టాలు పడిపోయాయి. ఇచ్ఛాపురంలోనూ 1, 2, 3 వార్డుల్లో ట్యాంకర్లతో నీరందిస్తున్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్‌లో తీవ్ర ఉద్రిక్తత

**రాళ్లు రువ్వుకున్న బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు**



**టీ మీడియా, ఫిబ్రవరి 7,మంచిర్యాలబ్యూరో :** తెలంగాణలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. కొన్ని చోట్ల ప్రశాంతంగా, మరి కొన్ని చోట్ల ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా, నస్పూర్ మున్సిపాలిటీలోని తీగల్ పహాడ్ పోలింగ్ కేంద్రం వద్ద బీజేపీ కాంగ్రెస్ వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుని ఉద్రిక్తత పరిస్థితికి దారితీసింది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతపై స్థానిక ఎస్ఐ చేయి చేసుకున్నారని పేర్కొంటూ కార్యకర్తల ఆందోళనకు దిగారు. దీంతో బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు దూసు కెళ్ళాయి. పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టి.. పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎస్ఐ కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని స్థానిక బీజేపీ నేత కమలాకరరావు ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎస్ఐ బీజేపీ నేతపై దాడి చేశారంటూ బీజేపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. మరోవైపు కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బీజేపీ శ్రేణులపై దూసుకు వచ్చారు. దీంతో ఇరు వర్గాల మధ్య పరస్పరం వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. ఒక నొక దశలో పరిస్థితి చేజారి ఇరు వర్గాలకు చెందిన కార్యకర్తలు పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ సంఘటన ప్రదేశానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఎన్నికలను రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.



## జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా,ఫిబ్రవరి 27,మేడ్చల్ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి 54వ బ్రహ్మోత్సవాల జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక దేవాదాయ శాఖ అభివృద్ధి గణనీయంగా పెరిగింది అన్నారు. శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు నియోజవర్గ ప్రజలపై ఉండాలని కోరారు. నియోజకవర్గంలో ఆయా దేవస్థానాలలో బోనాలు,జాతర మహోత్సవ కార్యక్రమాలు చూస్తే చాలా సంతోషమేసిందన్నారు. శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్,బండి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు జి. జీతయ్యప్రధాన కార్యదర్శి జి. బాలప్ప,ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు,బాల మల్లేష్,వెంకటేష్,ఎల్లప్ప,శ్రావణ్ కుమార్,పులి సందీప్ గౌడ్ గార్లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 27 ,మదనాపురం:**దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం గోవిందహళ్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం, లక్ష్మీపురం తండా తిరుమలాయపల్లి కొన్నూరు లో డ్రైనేజీ సిసి రోడ్డు, లక్ష్మీ పల్లి నెలివిడి తండాలో ఐమాక్స్ లైట్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ...ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. ఒక్క గోవిందహళ్లి గ్రామంలోనే రైతులకు 58 లక్షల 75, 312 రూపాయల రుణమాఫీ చేసాం. 100 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 102 కుటుంబాలకు 500 లకే సబ్సిడీ సిలిండర్, 35 మంది కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం, త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించబోతున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన 2 రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ హామీలు నెరవేర్చము. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని విధంగా రైతులకు ఏక కాలంలో 21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశాం, 500 బోనస్ రైతుల అకౌంట్లలో వేశాం. బిఆర్ఎస్ పదేళ్లు చేయలేనిది ఒక్క సంవత్సరం లో చేసి చూపించాం. గత ప్రభుత్వం గోవిందహళ్లి గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వలేదు. రాష్ట్రాన్ని దోచుకుని, అప్పులు చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం చిప్ప చేతికిచ్చింది అయినా ముఖ్యమంత్రి గారు చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## బెస్ట్ బాడీ బిల్డర్ గా ఎం.డి. తబ్రేజ్

**-ఎంఐఎం మండల అధ్యక్షులు సన్మానం**



**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన బాడీ బిల్డర్ తబ్రెజ్ వరల్డ్ డైమండ్ కప్పు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాడీ బిల్డర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా తబ్రేజ్ కి శాలువాతో సన్మానించి అభినందించిన ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్. అఫ్రోజ్ మాట్లాడుతూ ఎన్నో పోటీలలో పాల్గొని మన ప్రాంతానికి మన రాష్ట్రానికి మన దేశానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల జనరల్ సెక్రెటరీ అమెర్, సలాం, ఇర్ఫాన్, అమెర్, తదితరులు పాల్గొన్నారు.

## 20 ఏళ్లుగా సోదరుల అన్నదానం



**టీ మీడియా ,ఫిబ్రవరి 27 ,ఆత్మకూరు** :ఆత్మకూర్ మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన శివ భక్తులు, శివ మలధారులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో పూజారి కరుణాకరయ్య ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, మహా మంగళ హారతి, తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులకు అలాగే శివ దీక్షాపరులకు 20 ఏళ్లుగా అన్నదానం చేస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో బంగారు భాస్కర్, విజయలక్ష్మి దంపతులు, బంగారు ప్రకాష్, పరిమళ దంపతులు, బంగారు రవి, లావణ్య దంపతులు, కుటుంబ సభ్యులు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వలస కూలీల వేషంలో మావోయిస్టులు

**- గస్తీ పెంచిన పోలీసులు**

**-సమన్వయం చేసుకుని తనిఖీలు**



**టి మీడియా, ఫిబ్రవరి 27, ప్రత్యేకప్రతినిధి:** తెలంగాణ – ఛత్తీస్?గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులపై పోలీసులు గురిపెట్టారు. పొరుగు రాష్ట్రంలో నిర్బంధం తీవ్రమైన క్రమంలో చొరబాటుకు ఆస్కారం లేకుండా గస్తీ పెంచారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, పటిష్ఠ సమాచార వ్యవస్థ ఆధారంగా శోధిస్తూ లొంగుబాట్లను ప్రోత్సహిస్తూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. 'ఆపరేషన్ కగార్'తో షెల్టర్ జోన్ విచ్ఛిన్నమవుతున్న క్రమంలో మావోలు సరిహద్దులు దాటొచ్చని అనుమానిస్తున్నారు. వ్యవసాయ కూలీలుగా ములుగు జిల్లాలోకి ప్రవేశిస్తారని నిఘా వర్గాల సూచనలతో వలస కూలీలపై కన్నేశారు. అడవిలోని గోదావరి పరీవాహక ప్రాంతంలో ప్రధానమైన పంట మిర్చి. ఏటా కూలీల కొరత కారణంగా ఛత్తీస్‌గఢ్ కూలీలపైనే ఆధారపడుతుంటారు. ఈ రాష్ట్రంలోని బీజాపూర్?, బస్తర్ జిల్లాలోని బాసగూడ, గంగులూరు తదితర ప్రాంతాలకు చెందిన కూలీలు ఉపాధి వెతుక్కుంటూ వాజేడు, కన్నాయిగూడెం, ఏటూరు నాగారం, మంగపేట, వెంకటాపురం, గోవిందరావుపేట మండలాలకు వస్తున్నారు. ఈ ఏడాది వందల సంఖ్యలోనే తరలివచ్చారు. మధ్యవర్తుల ద్వారా కొందరు ప్రవేశించగా, రైతులతో కూడీ గిట్టుబాట ధర ఒప్పందం చేసుకుని ఇంకొందరు వచ్చారు. సమన్వయం చేసుకుని మిర్చి క్షేత్రాలు, ఇసుక తిన్నెల్లో కూలీలు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న గుడారాలను పరిశీలిస్తున్నారు. వచ్చిన ప్రాంతం, చిరునామా, ఆధార్ తదితర వివరాలు సేకరిస్తూ ఫొటోలు తీసుకుంటున్నారు. అనుమానం కలిగిన వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ఆధార్‌లో సమాచార లోపం కలిగిన వారి గురించి ఛత్తీస్‌గఢ్‌లోని పోలీసులను సమన్వయం చేసుకుని నిర్ధారించుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఏటూరునాగారం మండలంలోకి వచ్చిన కూలీలను అదుపులోకి తీసుకుని విచారించడం చర్చనీయాంశమైంది. రాకపోకలపై నిఘా : సరిహద్దుల్లో అప్రమత్తమై రాకపోకలపై నిఘా పెంచారు. ఛత్తీస్‌గఢ్ నుంచి వరంగల్? జిల్లాలోకి వస్తున్న వారిని ప్రశ్నిస్తున్నారు. కూలీలను తరలించే వాహనాలను తనిఖీ చేస్తూ వివరాలు సేకరిస్తున్నారు. తీవ్ర మావోయిస్టు ప్రాబల్యం కలిగిన ప్రాంతాల నుంచి వస్తున్న వ్యక్తుల కదలికలను ఎప్పటికప్పుడు ఓ కంట కనిపెడుతున్నారు.

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యాన్ని బలగాలు ఆధీనంలోకి తీసుకుంటుండం, ప్రస్తుతం ఆకురాలి అడవులు పలుచబడటం మావోలకు గడ్డుగా ఉంది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా అడవుల్లోకి ప్రవేశించేలా నక్సల్స్ పంథాను అనుసరిస్తున్నట్లు భావిస్తున్నారు. వలస కూలీల రూపంలో రావొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. గతేడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో చోటుచేసుకున్న మావోయిస్టుల ఘాతుకాలు, ఎన్‌కౌంటర్‌ను బేరీజు వేసుకుంటూ వ్యూహాలకు పదునుపెట్టారు. ఈ ప్రాంతానికి వచ్చే ప్రతీ కూలీ వివరాలు సేకరిస్తున్నామని వెంకటాపురం సీఐ బండారి కుమార్ ఈటీవీ భారత్‌కు తెలిపారు. ఆధార్ జిరాక్సుతో పాటు ఫొటోలను తీసుకుంటున్నామని, ప్రత్యేకంగా రిజిస్టర్‌ను సైతం ఏర్పాటు చేశామన్నారు.

## బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన

**ఎమ్మెల్యే , ఎంపీ, జిల్లా కలెక్టర్**



**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోమార్చి 2న జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటనను విజవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల పై గురువారం నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. కే.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో హెలిప్యాడ్ ఏర్పాట్లు, ముందు భాగంలో నిర్వహించనున్న ప్రజాపాలన – ప్రగతి బాట బహిరంగ సభకు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. అదే విధంగా ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించనున్న వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ఎలాంటి ఏర్పాటు చేయాలి అనే విషయాలపై పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులతో చర్చించారు. వనపర్తి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వారి చేతుల మీదుగా జరిగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, జాబ్ మేళా, నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేసుకోవాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి కలక్టర్ ను సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు , ఇటీవల వనపర్తి జిల్లా నుండి బదిలీ పై వెళ్లిన అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ప్రస్తుత ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భావనాల కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిఎస్పీ వేంకటేశ్వర రావు, సి.ఐ, ఎస్సై లు తదితరులు పాల్గొన్నారు.

# భర్తను చంపేందుకు భార్య సుపారీ

**- ప్రియుడికి రూ.లక్ష ఇచ్చి ప్రణాళిక**



**టీ మీడియా, ఫిబ్రవరి2 7,వరంగల్:**

జిల్లాలో సంచలనం సృష్టించిన వైద్యుడిపై హత్యాయత్నం కేసు మిస్టరీని పోలీసులు చేధించారు. వైద్యుని భార్య వివాహేతర సంబంధమే హత్యాయత్నానికి కారణమని పోలీసులు తేల్చారు. సంగారెడ్డిలో ఓ జిమ్ ట్రైనర్‌తో వివాహేతర సంబంధం పెట్టుకున్న భార్య, భర్తను హత్య చేసేందుకు కుట్రపన్నినట్లు పోలీసులు తెలిపారు. కేసుతో సంబంధమున్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు వివరాలను వరంగల్? ఏసీపీ నందిరామ్ నాయక్ వివరాలను వెల్లడించారు. జిమ్ ట్రైనర్‌తో వివాహేతర సంబంధం : వరంగల్‌కి చెందిన సుమంత్‌రెడ్డి అనే వైద్యుడు 2016లో ఫ్లోరా అనే మహిళను ప్రేమ వివాహం చేసుకున్నారు. ఫ్లోరాను సంగారెడ్డిలోని ఓ కళాశాలలో అధ్యాపకురాలిగా చేర్పించి తనూ అక్కడే ఓ క్లినిక్ పెట్టుకున్నారు. శరీర బరువు తగ్గేందుకు ఫ్లోరా సంగారెడ్డిలోని ఓ జిమ్‌లో చేరింది. కొన్నాళ్లకు జిమ్ ట్రైనర్‌తో వివాహేతర సంబంధం పెట్టుకున్న విషయం భర్తకు తెలిసి పలుమార్లు మందలించారు. అయినా వినకపోవడంతో సంగారెడ్డి నుంచి వరంగల్‌కు మకాం మార్చారు. కొన్నాళ్లకు ఫ్లోరాకు ప్రభుత్వ అధ్యాపకురాలిగా ఉద్యోగం రావడంతో కాజీపేటలో నివాసం ఉంటూ అక్కడే క్లినిక్ పెట్టుకున్నారు. అక్కడ కూడా ప్రియుడిని కలుస్తూ భర్తను హతమార్చేందుకు ఫ్లోరా కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు. శామ్యూల్, ఫ్లోరా మధ్య ఉన్న వివాహేతర సంబంధం కంట్రోల్ చేయడానికి ఆమె భర్త అయిన డాక్టర్ సుమంత్‌రెడ్డి వారి ఫ్యామిలీని, ఉద్యోగాన్ని విడిచిపెట్టి అక్కడకు వచ్చారు. అయినప్పటికీ ఆమె తన పద్ధతి మార్చుకోలేదు. వివాహేతర సంబంధం విషయంలో ఇక్కడ కూడా భార్యభర్తల మధ్య తరచూ గొవడవలు అవుతుండేవి. దీంతో డాక్టర్?ను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కుట్రకు పథకం వేశారు" – నందిరామ్ నాయక్, వరంగల్ ఏసీపీభర్తను అంతమొందించేందుకు వ్యూహం : భర్త అడ్డు తొలగించుకుంటేనే ప్రియుడితో సుఖంగా ఉండొచ్చని భావించిన ఫ్లోరా లక్ష రూపాయలు ప్రియుడికి ఇచ్చి హత్యకు ముందుగా ప్రణాళిక రచించింది. ప్రియుడు శామ్యూల్, అతని స్నేహితుడు ఏఆర్? కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌తో కలిసి సుమంత్‌రెడ్డిని అంతమొందించేందుకు కావాల్సిన సామాగ్రిని ఈనెల 20న ఉదయం కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అదే రోజు రాత్రి సుమంత్‌రెడ్డి విధులు ముగించుకుని కారులో ఇంటికి తిరిగొస్తున్న క్రమంలో దారిలో అడ్డగించి సుత్తితో తలపై విచక్షణారహితంగా దాడిచేసినట్లు వెల్లడించారు. సుమంత్‌రెడ్డి మరణించాడనుకుని నిర్ధారించుకుని ఇద్దరూ అక్కడి నుంచి పరారయ్యారని పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా భార్య ఫ్లోరాను విచారించగా అసలు విషయం బయటపడినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం సుమంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని పోలీసులు తెలిపారు. నిందితులు హత్యాయత్నానికి ఉపయోగించిన సుత్తి, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుల్ని కస్టడీకి తీసుకుని సమగ్ర దర్యాప్తు చేస్తామని వరంగల్ పోలీసులు తెలిపారు.



## అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం

**౨ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా సహా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని వారి నివాసంలో గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి .చిన్నారెడ్డి అందజేసిన వినతి పత్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వాటిపై నిర్ణయం తీసుకుంటానని చిన్నారెడ్డికి హామీ నిచ్చారు. మార్చి 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వనపర్తిలో పర్యటించనున్నట్లు జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తిలో తనతో పాటు విద్యా భ్యాసం చేసిన పూర్వ విద్యార్థులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారని, ఆ తరువాత వనపర్తి జిల్లాలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలలో పాల్గొని అనంతరం జరిగే భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతారని జిల్లెల చిన్నారెడ్డి వివరించారు.



## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

**- కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**

**టీ మీడియా, ఫిబ్రవరి 27,మేడ్చల్:**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహ కల్ప మైనారిటీ సోదరులు 1వ తేదీన రంజాన్ పండుగ మొదలవుతున్న సందర్భంగా మస్జీద్ అభివృద్ధి కొరకు గురువారం రోజున నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించారు అనంతరం హన్మంతన్న సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారం ఎన్ఎంసి మైనారిటీ అధ్యక్షులు అంజాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమంలో కోలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 27,మేడ్చల్:**మహాశివరాత్రి సందర్భంగా గురువారం నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వెలసినటువంటి శివలింగానికి ఆలయ కమిటీ వాసుల ఆహ్వాన మేరకు ప్రత్యేక పూజలు నిర్వాహించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరి అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రీతని శ్రీను, ఎన్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాలను దర్శించుకున్న

**-కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డిపున్నారెడ్డి**



**టీ మీడియా, ఫిబ్రవరి 27,మేడ్చల్:**నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల మహాశివరాత్రి సందర్భంగా వివిధ శివాలయాలను దర్శించుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి .పూజలు చేసిన అనంతరం సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకోవడం జరిగినది . ఈ కార్యక్రమంలో దండే రాజు మరలింగ పవన్ హర్భజన్ సింగ్ మహేష్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగినది.

# సింగరేణి బొగ్గు ధర తగ్గించండి

**- పరిశ్రమల యాజమాన్యాలు వినతి**



**టీ మీడియా, ఫిబ్రవరి 7,హైదరాబాద్ బ్యూరో :** బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు. తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ%॥% సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా , విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలను కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ , జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రమాదంలో ప్రాణాలు

**-మాజీ మంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డి**



**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :** ఎస్ఎల్బీసి టన్నెల్ సందర్శనకు గురువారం అనుమతి నిరాకరణ రోడ్డుపై మాజీ మంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఎల్బీసి టన్నెల్ ప్రమాద స్థలిని పరిశీలించడానికి వెళ్లిన బి.ఆర్.ఎస్ బృందాన్ని అడ్డుకోవడంతో హరీష్ రావు,నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,డాక్టర్. లక్ష్మారెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం, సమన్వయ లోపంతో అమాయకులైన 8మంది కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని వారి పట్ల కుటుంబ సభ్యులు,ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం మాత్రం మీన మేషాలు లెక్కిస్తూ నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు టన్నెల్ లో చిక్కుకొని ఆరు రోజులు గడుస్తున్న సహాయక చర్యలు ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడాని నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సహాయక చర్యల కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్,రైల్వే,సింగరేణి,నేవి బృందాలు అక్కడికి చేరుకున్న వాటిని సమన్వయం చేసే తెలివి తేటలు,సామర్థ్యం ప్రభుత్వంతో లేకపోవడంతో ఆ బృందాలు నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. ఉత్తమ కుమార్ మాటలు సిగ్గుచేటు. తమ నిస్సహాయతను బి.ఆర్.ఎస్ పార్టీపై ఉత్తమ్ తెలపడాని నిరంజన్ రెడ్డి ఖండించారు. ఎస్ఎల్బీసి టన్నెల్ పనులు బి.ఆర్.ఎస్ చేపట్టలేదని మంత్రి వ్యాఖ్యనిచడాని నిరంజన్ రెడ్డి ఖండిస్తూ కాంగ్రెస్ పాలనలో 3300మీటర్లు తవ్వితే మా హయాములో కరోన వచ్చిన 3600మీటర్ల టన్నెల్ సమర్థవంతంగా కె.సి.ఆర్ త్రవించారని అన్నారు. మంత్రులు రోజు ఉదయం, సాయంత్రం అక్కడికి వచ్చి కేవలం ప్రెస్ మీట్లకు హాజరై ఒక పర్యాటక కేంద్రానికి వచ్చినట్లు రావడాని నిరంజన్రెడ్డి ఖండించారు. కార్మికులప్రాణాలు కాపాడడానికినిరంతరంకృషిచేస్తున్న ఎన్.డి.ఆర్.ఎఫ్,రైల్వే,నేవి,సింగరేణి బృందాలను వారు చేపడుతున్న చర్యలను గౌరవ నిరంజన్ రెడ్డి అభినందించారు .ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి ప్రాణాలు కాపాడాలని గౌరవ నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.



## గురుకుల విద్యార్థి మృతి పట్ల దిగ్భ్రాంతి

**టీ మీడియా, ఫిబ్రవరి 27, వనపర్తి బ్యూరో :** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం గుండాల అంబా రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో కల్వకుర్తి మండలం జయప్రకాష్ నగర్ తండా గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుతున్న పెరుమాళ్ల ఒమేష్ దేవాలయం లోని గుండంలో గల్లంతయ్యాడు . విద్యార్థి గోపాల్ పేట మండలం మున్ననూరు గ్రామానికి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అక్కడికి చేరుకుని తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వారసులపై ఆశలు పెట్టుకొని వారే సర్వసం అని అనుకుంటారు అని వారి ఆశలు అడియాశలు అయినపుడు తల్లిదండ్రులు పడే ఆవేదన వర్ణణాతీతం అని అన్నారు వెంట మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## చెక్కు చెదరని సంకల్పం

**-అథ్లెట్ జీవితం ఎందరికో స్ఫూర్తి**

**-రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ**



**టీ మీడియా, ఫిబ్రవరి27, నారాయణపేట :** మనలో చాలా మంది వైఫల్యాలకు కారణాలు వెతుకుతారు. లేదంటే విధిపై నెట్టేసి చేతులు దులిపేసుకుంటారు. ఓటమి చెందిన వెంటనే ప్రయత్నం విరమించుకుంటారు. అలాంటిది 2 చేతులూ కోల్పోయినా, ఆత్మ విశ్వాసంతో క్రీడల వైపు అడుగేశాడా యువకుడు. వైకల్యాన్ని అవరోధంగా భావించకుండా, అర్థిక ఇబ్బందులకు అధైర్యపడకుండా విధికి ఎదురీది జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తున్నాడు.వైకల్యం అడ్డుగా నిలిచినా క్రీడల్ని వీడలేదు : రన్నింగ్ ప్రాక్టీసు చేస్తున్న ఈ యువకుడి పేరు లింగప్ప. నారాయణపేట జిల్లా కోల్పూరుకు చెందిన నాగప్ప, మహదేవమ్మ దంపతుల కుమారుడు. వీరిది వ్యవసాయ కుటుంబం. లింగప్ప 10, ఇంటర్ స్థానికంగానే పూర్తి చేశాడు. ప్రస్తుతం హైదరాబాద్లో బీకామ్ చదువుతున్నాడు. బాల్యం నుంచి ఆటలంటే ఇష్టం. మధ్యలో వైకల్యం అడ్డుగా నిలిచినా, ఆ ఇష్టాన్ని మాత్రం వదులుకోలేదు. ఐదేళ్ల ప్రాయంలో గొర్రెలు కాయటానికి వెళ్లి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్కు గురయ్యాడు లింగప్ప. 2 చేతులు కోల్పోయి పసిప్రాయం నుంచే పంటి బిగువన బాధను అనుభవించాడు. చేతుల్లేని వాడేం చేస్తాడని ఇరుగుపొరుగు వారన్న మాటలకు ఎలాగైనా సమాధానం చెప్పాలని గట్టిగా నిశ్చయించుకున్నాడు. అందుకోసం క్రీడలను సరైన మార్గంగా ఎంచుకున్నాడు.జాతీయ స్థాయిలో క్రీడా ప్రతిభ : ఆటల్లో రాణించాలనే దృఢ సంకల్పంతో 2021లో ఫుట్ బాల్ నేర్చుకున్నాడు లింగప్ప. సరైన టీమ్ లేకపోవటంతో 2022లో రన్నింగ్ వైపు దృష్టి మరల్చాడు. అనతి కాలంలోనే అందులోని నైపుణ్యాలు నేర్చుకున్నాడు. రాష్ట్ర స్థాయిలో 3 సార్లు బంగారు పతకాలు సాధించాడు. జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటి క్రీడాకారుల ప్రశంసలు అందుకున్నాడీ పారా రన్నర్. చిన్న వయసులోనే 2 చేతులు కోల్పోయినా మొక్కవోని దీక్షతో ముందడుగేస్తున్నాడీ క్రీడాకారుడు. చేతులు లేవని ఏనాడూ అధైర్యపడలేదని అంటున్నాడు. సమస్యలకు పారిపోకుండా పరిష్కార మార్గం వెతకాలని సూచిస్తున్నాడు. ఎవరి సహాయం లేకుండా తన పని తానే చేసుకుంటున్నట్లు వివరిస్తున్నాడు.నాకు చిన్నప్పటి నుంచి ఆటలు అంటే చాలా ఇష్టం. పాఠశాల స్థాయి నుంచి కూడా నాకు క్రీడల్లో పలు బహుమతులు వచ్చేవి. నాకు మూడు సార్లు గోల్డ్? మెడల్? వచ్చింది. ఇటీవల గచ్చిబౌలి స్టేడియంలో స్వర్ణపతకం వచ్చింది"- లింగప్ప, పారా అథ్లెట్పారా అథ్లెట్ను వెంటాడుతున్న ఆర్థిక సమస్యలు : పారా అథ్లెట్గా రాణిస్తున్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులు ఇతడ్ని వెంటాడుతున్నాయి. దీంతో ప్రాక్టీసుకు అవసరమైనంత పౌష్టికాహారం తీసుకోలేకపోతున్నాడు. ఈవెంట్లకు వెళ్లడమూ భారంగా మారింది. అయినా వెనకడుగు వేయకుండా ప్రభుత్వ వసతి గృహాల్లోనే ఉంటూ ఓవైపు చదువు, మరోవైపు క్రీడలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. ఏ విద్యలో రాణించాలన్నా గురువు పాత్ర కీలకం. లింగప్ప విషయంలోనూ అదే జరిగింది. ఆర్థిక పరిస్థితి, క్రీడల పట్ల ఇతడికున్న మక్కువ చూసి కోచ్ సాయిరెడ్డి ఉచిత శిక్షణ ఇస్తున్నారు. క్రీడల్లో రాణించాలనే తపన తగిన శ్రమ లింగప్పలో ఉన్నాయని ఆర్థికంగా ప్రోత్సహిస్తే అద్భుతం చేస్తాడని కోచ్ అంటున్నారు.చేతులు లేకపోయినా పరిస్థితుల్ని తిట్టుకుంటూ కూర్చోకుండా నిరంతరం సాధన చేస్తున్నాడు ఈ పారా అథ్లెట్. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూనే జాతీయ పోటీల్లో రాణిస్తున్నాడు. దాతలు సాయం చేస్తే పారా ఒలింపిక్స్లో దేశానికి పతకం సాధిస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నాడు.

## ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలి..

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం..**



**టీ మీడియా, ఫిబ్రవరి27,భువనగిరి :** జిల్లా వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను అన్ని గ్రామాలలో ప్రారంభించి వ్యవసాయ కూలీలకు, గ్రామీణ పేదలకు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పనులు ప్రారంభించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి నాగిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ జిల్లాలో వేలాదిమంది రోజు పనులు కల్పించాలని అధికారులకు మొరపెట్టుకుంటే కేవలం కొంతమందికే ఉపాధి హామీలో పనులు కల్పిస్తే మిగతావారు ఏమి పనులు చేసి తమ కుటుంబాలను పోషించుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికే గ్రామాలలో వ్యవసాయ పనులు, ఇతర పనులు చేయడానికి లేక డబ్బులు రాక తమ కుటుంబాలను పోషించుకునే మార్గం లేక అర్ధాకలితో అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలపైన కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నదని, ఈ పనులే చేయాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆంక్షలు పెట్టడం కూడా కరెక్ట్ కాదని అన్నారు. కూలీలు ఎక్కువ మొత్తంలో పాల్గొని పనులు చేయడానికి వివిధ పనులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పని చూపించాలని, జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు. రానున్న వేసవిలో పని ప్రదేశాల్లో కూలీలకు టెంటు, మంచినీరు సౌకర్యం, మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, జిల్లా నాయకులు వి రాంబాబు లు పాల్గొన్నారు.

# అడుగడుగునా ఎన్నో అవంతరాలు

**- ఆగకుండా సాగుతున్న ఆపరేషన్**

**-57 మంది నిపుణుల సహాయక చర్యలు**



**టీ మీడియా, ఫిబ్రవరి 7,అచ్చంపేట :** శ్రీశైలం ఎడమ బ్రాంచ్ కాలువ (ఎస్ఎల్బీసీ) టన్నెల్లో రెస్క్యూ టీమ్ సభ్యులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది ఆచూకీ కోసం పది ఏజెన్సీల రెస్క్యూ బృందాలు ఆరు రోజులుగా సహాయక చర్యలు చేపట్టిన విషయం తెలిసింది. ఆరోరోజుకు చేరిన వారి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యుల్లో మరింత ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదం జరిగి ఆరు రోజులు గడుస్తుండటంతో కార్మికులు ప్రాణాలతో ఉన్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. సహాయక చర్యలకు ప్రధాన ఆటంకంగా ఉన్నా మూడు అవంతరాలను అధిగమించడానికి బుధవారం ప్రణాళిక చేశారు. ఈ ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నారు. మరో 36 గంటల్లో కార్మికుల ఆచూకీ గుర్తించడం చేపట్టిన ఆపరేషన్ కూడా సత్ఫలితాలు ఇస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రమాదం జరిగే ప్రదేశానికి రెస్క్యూ టీమ్ చేరినట్లు సమాచారం.

### జియాలజీ నిపుణుల సూచనతో...

టన్నెల్ లోని ప్రమాద ప్రదేశంలో 15 ఫీట్ల ఎత్తు 200 మీటర్ల మేర బురద పేరుకుపోయిందని, ఇదే సహాయక కార్యక్రమాలకు అవంతరాలని, అలాగే సహాయక చర్యలు ముందుకు సాగకపోవడానికి ఇదే కారణమని రెస్క్యూ సిబ్బంది గుర్తించారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తొలగించడం, ద్వారా డీబీఎం ముందుభాగం చెరుకోనున్నట్లు ప్రణాళిక చేశారు. ఈ ప్రణాళిక మేరకు జియాలజీ నిపుణులను రప్పించి వారి సూచనలతో బురద, నీటి ని తొలగిస్తున్నారు. ఉదయం జియాలజీ నిపుణులు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి, జేపీ కంపెనీకి చెందిన 57 మంది బృందం లోకో రైలులో లోపలకు వెళ్లారు. అయితే అందులో ఐదు పెద్దపెద్ద బకెట్లతో బురదను లోకో ట్రైన్లో బయటకు తీసుకువచ్చారు. ఈ ప్రక్రియ కొనసాగుతోంది.

### టీబీఎం కటింగ్ కోసం సౌత్ సెంటర్ రైల్వే సాయం

టీబీఎం కటింగ్ కోసం సౌత్ సెంటర్ రైల్వేలో పనిచేస్తున్న నిపుణుల సాయం తీసుకున్నారు. సికింద్రాబాద్ నుంచి ఐదుగురు బృందం సభ్యులు ఇక్కడకు చేరుకున్నారు. వారితో పాటు సామాగ్రిని కూడా లోకో ట్రైన్లో లోపలకు పంపించారు. ఇప్పటి వరకు ఉన్న పది ఏజెన్సీలతోపాటు సహాయక చర్యల్లో రైల్వే శాఖ నిపుణులు కూడా పాల్గొన్నారు.

### లోకో ట్రైన్లో ఆహారం

రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొన్న 57 మంది నిపుణులకు ఆహారం, తాగునీరు, ఇతర ఆహార పదార్థాలు లోకో ట్రైన్లో లోపలకు పంపించారు. ఇంకా వారికి అవసరమైన మెటీరియల్స్ లోపలకు పంపిస్తున్నారు. లోపల నుంచి వచ్చిన బురద బకెట్ల ఖాళీ చేసి అదే ట్రైన్లో పంపించారు. నిరంతరం ఆపరేషన్ చేయడానికి అవసరమైన వాటిని లోపలకు అందిస్తున్నారు. అలాగే నిరంతరం ఆక్సిజన్ ఉండేలా ఏర్పాటు చేశారు. బయట ఉన్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్, విపత్తుల నిర్వాహణ ఛీఫ్ సెక్రటరీ అరవింద్, ఇరిగేషన్ సెక్రటరీ శివరాజ్ పాటిల్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

### వారి ప్రాణాలపై ఆశలు వదులుకున్నట్లేనా?

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి ఆరు రోజులు అయింది. మంగళవారం, బుధవారం రెండు సార్లు రెస్క్యూ కోసం టన్నెల్ చివరి వరకు వెళ్లిన సిబ్బంది.. మాటల ప్రకారం.. టన్నెల్ లో ప్రమాదం జరిగిన చోట.. భారీగా బురద, మట్టి దిబ్బలు తప్ప ఏమీ కనిపించలేదని.. అన్నారు. అక్కడ భయానక పరిస్థితులు ఉన్నాయని, అందుకే సహాయక చర్యలు కూడా ముందుకు వెళ్లలేకపోయామని చెబుతున్న మాటలు ప్రకారం వారి ప్రాణాలపై ఆశలు వదులుకున్నట్లే అని సంకేతాలు ఇచ్చినట్లు అయింది. టీబీఎంలో ఆ ఎనిమిది మంది ప్రాణాలతో ఉన్నప్పుడు కటింగ్ చేస్తే వారి ప్రాణాలకు ముప్పు వస్తుందని మొదట రెస్క్యూ టీమ్ భావించారు. ఇప్పుడు కటింగ్కు సిద్ధపడ్డారంటే వారు ప్రాణాలతో లేరన్న నిర్థారణకు వచ్చి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఆక్సిజన్ అందకపోవడంతో పలుమార్లు రెస్క్యూ టీమ్ ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే క్లిష్టపరిస్థితులలో వారు ప్రాణాలతో ఉండగలరా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# తెలంగాణ, హైదరాబాద్ రైజింగ్ ఆగదు




- వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం
- బహుళజాతి కంపెనీలతో ప్రతి రోజూ ఒప్పందాలు
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 7,హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర తెలంగాణ రైజింగ్.. హైదరాబాద్ రైజింగ్.. తెలంగాణ రైజింగ్.. హైదరాబాద్ రైజింగ్.. అన్నప్పుడు మొదట్లో కొందరు సందేహాలు వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలతో ఇప్పుడు అందరూ అంగీకరిస్తున్నారు. ప్రపంచమంతా ఒప్పుకుంటోంది. తెలంగాణ రైజింగ్.. హైదరాబాద్ రైజింగ్.. ఇక ఆగదు" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ మాదాపూర్లో హెచ్సీఎల్ టెక్స్ గ్లోబల్ డెలివరీ సెంటర్ను ముఖ్యమంత్రి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం హైదరాబాద్, తెలంగాణ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా, రాష్ట్రంగా మారిందని చెప్పారు. హైదరాబాద్ పోటీ.. ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు నగరాలతో కాదని, ప్రపంచ స్థాయి నగరాలతో తమ పోటీ అని అన్నప్పుడు అదో పెద్ద కలగా అభివర్ణించారు. కానీ ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్న తీరు నంబర్ 1 గా నిలిచినప్పుడు, రాష్ట్రాన్ని డేటా సెంటర్ల హబ్గా, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్, స్కిల్ డెవలప్మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ రంగాల్లో తెలంగాణను మార్గదర్శిగా మార్చినప్పుడు ఇప్పుడు అందరూ అంగీకరిస్తున్నారు. ఇక హైదరాబాద్ రైజింగ్, తెలంగాణ రైజింగ్ ఆగదు. బహుళజాతి కంపెనీలతో ప్రతి రోజూ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం లేదా పెద్ద పెద్ద సంస్థలు హైదరాబాద్కురావడం లేదా గతేడాది కుదుర్చుకున్న ఎంఓయూల మేరకు సరికొత్త సౌకర్యాలతో సిద్ధమైన కేఆర్సీ సెంటర్ ను ప్రారంభించడం గర్వకారణంగా ఉంది. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణ అంతర్జాతీయ, దేశీయ అత్యధిక పెట్టుబడులను ఆకర్షించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ను ముందుగా అందిపుచ్చుకున్నాం. పైగా రాష్ట్రంలో తక్కువ ద్రవ్యోల్బణాన్ని కాపాడుకున్నాం. తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ కలిగిన రాష్ట్రంగా మార్చుతామని చెప్పినప్పుడు కొందరు సాధ్యం కాదన్నారు. కేవలం దావోస్ లో జరిపిన రెండు వ్యాపార పర్యటనల్లో 40 వేల కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలు, 1.78 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం.

**ఆమ్జెన్ ను ఆహ్వానించాం :** ప్రపంచంలోనే అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ సంస్థల్లో ఒకటైన ఆమ్జెన్ ను హైదరాబాద్కు ఆహ్వానించాం. ప్రపంచంలోనే అత్తుత్తమ జీవ వైవిధ్య సదస్సుల్లో ఒకటైన బయో ఏషియా 2025 ను విజయవంతంగా నిర్వహించాం. ఇప్పుడు హెచ్సీఎల్ క్యాంపస్ను ప్రారంభిస్తున్నాం. 60 దేశాల్లో డిజిటల్, ఇంజనీరింగ్, క్లౌడ్, రంగాల్లో 2.2 లక్షల మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హెచ్సీఎల్ టెక్నాలజీస్ దేశ గౌరవాన్ని పెంచింది. 2007 లో హైదరాబాద్లో తొలిసారి ప్రారంభమైనప్పటి నుంచి అభివృద్ధి సాధిస్తూ ప్రస్తుతం 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 5 వేల మంది ఉద్యోగులతో ప్రపంచస్థాయి సరికొత్త సదుపాయాలతో హైదరాబాద్ హెచ్సీఎల్ అద్భుతమైన విజయాలను సాధించబోతోంది" అని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి ఎల్, మేనేజింగ్ డైరెక్టర్ సి. విజయ్ కుమార్, సీపీపీ, డిజిటల్ బిజినెస్ గ్లోబల్ హెడ్ పవన్ వాడపల్లి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన మాజీ డిప్యూటీమేయర్



**టీ మీడియా, ఫిబ్రవరి 7,మేడ్చల్ :**
నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 191ఎన్టీఆర్ నగర్ కాలనీలో మహా శివరాత్రి సందర్భంగా ముఖ్య అతిథులుగామాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, బాలాజీనాయక్పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



## కల్తీ లేని కూరగాయలకు కేరాఫ్ గ్రామం

**-ప్రతి కుటుంబం కూరగాయల సాగు**

**- పూర్తిగా సేంద్రీయ పద్ధతుల్లోనే**

**టీ మీడియా, ఫిబ్రవరి27,మెదక్? :** సాధారణంగా ఏ గ్రామంలో అయినా ఒకరు లేదా ఇద్దరు కూరగాయలు సాగు చేయడం చూస్తూ ఉంటాం. కానీ మెదక్? జిల్లాలో ఊరు ఊరంతా కూరగాయల సాగు అదీ సేంద్రియ పద్ధతిలో చేస్తూ ఉండటం విశేషం. అలాగే గో ఆధారిత వ్యవసాయం చేయాలనే ఉద్దేశంతో ఇంటికి ఒక ఆవును పెంచుకుంటున్నారు. భూగర్భ జలాలు ఇంకాలనే ఉద్దేశంతో ఇంటికి ఒక ఇంకుడు గుంతను తవ్వుకున్నారు. హరిత హారం కార్యక్రమంలో భాగంగా ఇంటికి ఒక మామిడి, బొప్పాయి, జామ, కొబ్బరి, సపోటా సహా వివిధ రకాల పండ్ల మొక్కలను సైతం పెంచుతున్నారు.

### ఒక ఆవు బహూకరణ

జిల్లాలోని టేక్మాల్ మండలం చంద్రు తండాలో 150 గిరిజన కుటుంబాలు ఉన్నాయి. మొత్తం జనాభా 550. ఈ ఊళ్లోని ప్రతీ కుటుంబం వారికి ఉన్న సాగుభూమిలో ఎన్ని రకాల పంటలు వేసుకున్నా 10 గుంటలు మొదలుకుని ఎకరం వరకు కూరగాయలు, ఆకుకూరలు పండిస్తారు. ఇంటి ముందు, వెనక ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ నాలుగు నుంచి ఐదు రకాల కూరగాయ మొక్కలు నాటేస్తారు. అది కూడా సేంద్రియ సాగు విధానంలో పంటలు పండించడం విశేషం. చంద్రుతండాలో సేవాలాల్, దుర్గమ్మ గుడి కట్టే సమయంలో రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ మదవానంద స్వామి సరస్వతి స్వామి తండాకు వచ్చారు. గ్రామస్థులు సేంద్రియ విధానంలో కూరగాయలు సాగు చేస్తూ ఉండడాన్ని చూసి ఇంటికి ఒక ఆవును బహూకరించారు.పంటలు సాగుచేయడానికి సమావేశం : చంద్రుతండాలో ప్రతి ఇంటికి గేదెలు కూడా ఉంటాయి. కూరగాయలు పెంచడానికి సేంద్రియ ఎరువులనే వాడతారు. ఆవు పేడ, గో మూత్రం, కోడి పెంటను ఎరువుగా ఉపయోగిస్తారు. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు మార్కెట్కు తీసుకెళ్లిన కొన్ని గంటల్లోనే మొత్తం అమ్ముడైపోతాయని రైతులు తెలిపారు. మార్కెట్లో కొనడానికి వచ్చిన వినియోగదారుల్లో కొందరు చంద్రుతాండ రైతులు ఎక్కడున్నారు అని అడిగి మరీ వారి వద్ద కొనుక్కుని వెళ్తారు. సేంద్రియ పద్ధతితో ఎంతో జాగ్రత్తగా పెంచి, మార్కెట్ కి తీసుకెళ్తారు. కాబట్టి అందుకు తగ్గ రేటుకే అమ్ముతారు. అంతేకాదు ఊరంతా ఒకే విధంగా వ్యవసాయం చేయాలంటే అందరూ ఒకే మాట మీద కట్టుబడి ఉండాలి. అందుకని, అందరూ కలిసి సమావేశం పెట్టుకుని మాట్లాడుకుని పంటలు వేస్తారు.

### ఉత్తమ గ్రామం అవార్డ్

ప్లాస్టిక్ కాలుష్యం ఎక్కువ అవుతుండడంతో చంద్రుతండా వాసులు ఊరిని కాపాడుకునేందుకు ఊళ్లో ప్లాస్టిక్ను నిషేధించారు. తడి, పొడి చెత్త వేరు చేస్తారు. ఇంటికి ఇంకుడు గుంతలు ఉండటంతో ఎక్కడ కూడా మురుగునీరు కనిపించదు. ఊరంతా శుభ్రంగా ఉంటుంది. ఈ ఊరికి ఉత్తమ గ్రామం అవార్డ్ కూడా వచ్చింది. కూరగాయల సాగుతో గ్రామస్థులకు రోజు ఆదాయం వస్తోంది. ఎరువులు, పురుగు మందులు వాడకుండా పండిస్తుండటంతో మార్కెట్లో మంచి రేటు వస్తోంది.

### ప్రభుత్వం సాయం కావాలి

ఇక్కడి రైతులు వికారాబాద్, శంకర్పల్లి, కామారెడ్డి, తూప్రాన్, మెదక్ ప్రాంతాల నుంచి నాణ్యమైన విత్తనాలను తెస్తారు. టొమాటో, వంకాయ, గోరుచిక్కుడు, చిక్కుడు. బీరకాయ, కాకరకాయ, పాలకూర, మెంతికూర, కొత్తిమీర, పచ్చిమిర్చి లాంటి పంటలు వేస్తారు. మొక్కలకు పురుగు పడితే జీవామృతం పిచికారీ చేస్తారు. పండినపంటను టేక్మాల్, ఎల్లుపేట, బోడ్మట్ పల్లి, వార్నింగి, పాపన్నపేట, జోగిపేట, వట్పల్లి గ్రామాల్లోని వారాంతపు సంతల్లో అమ్మేస్తారు. అయితే భారీ ఎత్తున కూరగాయలు సాగు చేస్తున్న తండావాసులకు డ్రిప్పు సబ్సిడీ లేదని ప్రభుత్వం దాన్ని కల్పించినట్లయితే కూరగాయల సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచుకుంటామని చెబుతున్నారు.



## యువకుడు దారుణ హత్య

**టీ మీడియా, ఫిబ్రవరి27,మహబూబ్ నగర్ :** జిల్లాలో జరిగినదారుణ ఘటనపై పోలీసులు కీలక అప్డేట్ ఇచ్చారు. జడ్చర్ల పరిధిలో అనుమానాస్పదంగా మృతిచెందిన యువకుడిది హత్య అని తేల్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. బాత్రూం పక్కన ఉన్న గదిలో రక్తపు మరకలు ఉన్న మృతదేహం రహీద్ ఖాన్ అని నిర్ధారించారు. మృతుడి మెడకు గాయం ఉండటంతో ఎవరో హత్య చేసి బాత్రూంలో పడేసి ఉంటారని అనుమానిస్తున్నారు. పలువురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.